తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

శుక్రవారం | 19 డిసెంబర్ 2025

పేజీలు : 08




Follow :

# అదనపు భారం



*పేద మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి పథకం అమలుకు సిద్ధమవుతున్న మెప్మా, సెర్ప్ శాఖల్లో నెలకొన్న ఉద్యోగులు, సిబ్బంది కొరతతో ప్రస్తుతం పనిచేస్తున్న వారిపై అదనపు భారం పడుతోంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో విస్తరిస్తున్న కాలనీలు, నగరీకరణ నేపథ్యంలో మహిళా స్వయం సహాయక సంఘాల నిర్వహణ, వాటికి రుణాల పంపిణీ ప్రభుత్వ పథకాల చేరవేత, మహిళలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం వంటి వాటిని పర్యవేక్షించేందుకు రెండు శాఖలలో 90 మంది ఉద్యోగులు ఉండాల్సిన చోట.. ఒకే జిల్లా అధికారితో కలిపి 12 మంది ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు.*

**రెండు శాఖలకు ఒకే అధికారి, డీఆర్‌డీఏ సాంబశివరావు**

**మెప్మా, సెర్ప్ శాఖల విలీనంపై సందేహాలు ఎన్నో..**

**పనిచేయాల్సి దాంట్లో పదిశాతం వరకే ఉద్యోగులు..**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)**

మెప్మాలో 50 ఉద్యోగులు పని చేయాల్సిన ఉండగా ఇద్దరు.. సెర్ప్‌లో 40 మంది విధులు నిర్వహించాల్సి ఉండగా 10 మంది ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మేడ్చల్ జిల్లాలో 13 మున్సిపల్ సర్కిళ్లతో సహా మూడు మున్సిపాలిటీల్లో ఇందిరా మహిళా శక్తి పథకం అమలుకు సంబంధిత మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు మెప్మా, సెర్ప్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోతోంది. జిల్లాలో పీర్జాదిగూడ, బోడుప్పల్, నిజాంపేట, జవహర్నగర్, కొంపెల్లి, దుండిగల్, మేడ్చల్, గుండ్లపో చంపల్లి, తూముకుంట, నాగారం, దమ్మాయిగూడ, ఘట్కేసర్, పోచారం పురపాలక సంఘాలు జీహెచ్ ఎంసీలో విలీనం కాగా, అలియాబాద్, ఎల్లంపేట, మూడు చింతలపల్లి మున్సిపాలిటీగా కొనసాగుతు న్నాయి. వీటిల్లో 13,560 మహిళా స్వయం సహా యక సంఘాలు ఉండగా, ఇందులో 12.66 లక్షల మంది మహిళలు సభ్యులుగా కొనసాగుతున్నారు. ఇటీవల 13 పురపాలక సంఘాలు, జీహెచ్ఎం సీలో విలీనం కావటంతో మహిళా సంఘాల సంఖ్య పదుల సంఖ్యలో పెరిగే అవకాశం ఉంది. ఆయా సంఘాల్లోని మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఉపాధి కల్పనకు రూ.51 కోట్లు వెచ్చిస్తున్నారు. మున్సిపల్ సర్కిళ్ల పరిధిలో 190 మహిళా గ్రూపులకు ఉపాధి కల్పనలో భాగంగా రూ.26 కోట్లు వెచ్చిస్తుండగా, వ్యక్తిగత ఉపాధి సం స్థల ఏర్పాటుకు సంబంధించి 900 మంది మహి ళలకు రూ.25 కోట్లు అందజేసేందుకు మెప్మా కసరత్తు చేస్తోంది.

**సెర్ప్ ఆధ్వర్యంలో..**

సెర్ప్ శాఖ ఆధ్వర్యంలో స్త్రీనిధి పథకం కింద రూ.20 కోట్లు, బ్యాంకు లింకేజీ పథకం ద్వారా రూ.170 కోట్లు సంబంధిత మహిళా స్వయం సంఘాలకు అందజేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా, సెర్ప్, మెప్మా జిల్లా కార్యాలయంలో ఒక జిల్లా స్థాయి అధికారితోపాటు 12 మంది ఉద్యోగులు మాత్రమే ఉండటం వల్ల ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు, పథకాలు కుంటుపడే అవకాశం ఉంది. దీంతో పథకాల అమలులో జాప్యం జరుగుతోంది.

**మహిళా గ్రూపుల నమోదు**

మహిళా గ్రూపుల నమోదుతో సహా పనులన్నీ అధికారితో సహా 12 మంది ఉద్యోగులు మాత్రమే నిర్వహించాల్సి రావటంతో ఇబ్బందులు పడుతు న్నారు. ఏదైనా పనిపై బయటికి వెళితే జిల్లా, కార్యాలయం ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తోందని మహిళా సంఘాల గ్రూపు లీడర్లు వాపోతున్నారు. మహిళా గ్రూపుల్లో అర్హులైన సభ్యులకు ప్రభుత్వం అందించే రుణాలు పంపిణీ చేయటంతో పాటు ఉపాధికి సంబంధించిన యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా మెప్మా, సెర్ప్ ఉద్యోగులు పర్యవేక్షణ చేయాల్సి ఉంటోంది. ఉపాధి యూనిట్లలో భాగంగా మహిళా సంఘాలు, సభ్యులు క్యాంటీన్లు, మీసేవా కేంద్రం, ఈవెంట్ మేనేజ్మెంట్, స్ట్రీట్ వెండర్ కలెక్టివ్స్/ కోల్డ్ స్టోరేజీ, క్యాటరింగ్ సర్వీస్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, తదితరాలతోపాటు వ్యక్తిగత ఉపాధి కింద కూరగాయలు, పండ్ల దుకాణాలు తదితరాలను ఏర్పాటు చేయటంలో మెప్మా చురుకైన పాత్ర నిర్వహించాల్సి ఉంటోంది. సరిపడా సిబ్బంది లేని కారణంగా ఇబ్బందులు తప్పటం లేదని వారు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు తాజా పరిస్థితిని నివేదించిన జిల్లా అధికారులు మంజూరు పోస్టింగ్‌లకు అనుగుణంగా ఉద్యోగుల భర్తీపై కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు.

**విలీనంపై విపరీత సందేహాలు**

మహిళా సంఘాలను మరింత బలోపేతం. చేసేందుకు గత ఏప్రిల్లో సెర్చ్ .మెప్మా విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు 9 నెలలు పూర్తి కావస్తున్నా వాటిని విలీనం చేసిన దాఖలాలు లేవు. దీంతో పని భారం కూడా అధికమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలకు సెర్ప్, పట్టణ ప్రాంతాల్లో సంఘాలకు మెప్మా బాధ్యతలను నిర్వహిస్తోంది. ఈ రెండింటిని ఒక గొడుగు కిందికి తెస్తే రుణాల పంపిణీ, రికవరీ, పథకాల అమలు, నిర్వహణ సులభమవుతుందని కాంగ్రెస్ ఉత్తర్వులో పేర్కొంది. దీంతో సెర్ప్‌లో మెప్మాను విలీనం చేయాలని సంకల్పించినప్పటికినీ, ఆచరణకు నోచుకోకపోవడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని మహిళా స్వయం సహాయక సంఘాలు కోరుతున్నాయి.



## జర్నలిస్ట్ తక్కళ్ళపల్లి రాజేందర్ సేవలు మరువలేనివి

**టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శేరీబాయి గణేష్, మైల సైదులు**

**రాజేందర్ కుటుంబాన్ని పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ కమిటీ**



**తలకొండపల్లి డిసెంబర్18(జనంసాక్షి) :** తలకొండపల్లి మండలంలోని సీనియర్ జర్నలిస్టు కీర్తిశేషులు తక్కళ్ళపల్లి రాజేందర్ కుటుంబాన్ని గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తక్కళ్ళపల్లి రాజేందర్ స్వగృహానికి గురువారం వెళ్లిన టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గణేష్ శేరీబాయి,మైల సైదులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపీ, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి,షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, తలకొండపల్లి జర్నలిస్టులు శంకర్, తిరుపతయ్య, తూర్పు శ్రీను, శేఖర్, ఆమనగల్ విలేకరి శేఖర్, తదితరులు రాజేందర్ కుటుంబ సభ్యులను ఓదార్చి, రాజేందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తండ్రి కృష్ణయ్య, రాజేందర్ సతీమణి రమాదేవి, కూతురు జెస్సికా, కుమారులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పిస్తూ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజేందర్ జర్నలిస్టు వృత్తిలో ఎంతో మెరుగైన పాత్ర పోషించారని ఆయన సేవలను టిడబ్ల్యూజేఎఫ్ కొనియాడారు. రాజేందర్ తెలంగాణ ఉద్యమంలో కూడా కీలక భూమిక నిర్వహించారని, కల్వకుర్తి నియోజకవర్గంలో అనేకమందికి తలలో నాలుకలా వ్యవహరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాజేందర్ కుటుంబానికి టిడబ్ల్యూజేఎఫ్ సంఘం అండగా నిలుస్తుందని తెలిపారు. విద్య,వైద్య తదితర విషయాలలో అతని కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.జర్నలిస్టుకు రావాల్సిన ప్రభుత్వం సంక్షేమ నిధి తదితర విషయాలలో ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించేందుకు కూడా యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు.ఎంతోమంది నాయకులతో ప్రజాప్రతినిధులతో రాజేందర్ కలిసి పనిచేసిన సందరాలే ఉన్నాయని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా అత్యంత సన్నిహితంగా ఉండేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాజేందర్ కుటుంబానికి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.

**జీహెచ్ఎంసీ విలీన మున్సిపాలిటీల ఉద్యోగులకు**

## సవరించిన హెచ్ఆర్ఏ, సీసీఏ అమలు చేయాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** జీహెచ్ఎంసీ పరిధిలోకి ఇటీవల విలీనమైన మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు సవరించిన గ ృహభత్యం (హెచ్ఆర్ఏ), నగర పరిహార భత్యం (సీసీఏ) అమలు చేయాలని కోరుతూ తెలంగాణ నాన్ గెజెటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీజాక్ చైర్మన్, తెలంగాణ నాన్ గెజెటెడ్ ఆఫీసర్స్ యూనియన్, మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు బి. రవిప్రకాశ్ జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలను వివరించారు. తెలంగాణ గెజిట్ నోటిఫికేషన్ నెం. 1842/TPS/HO/GHMC/2025 (తేది: 09-12-2025) ప్రకారం జిల్లాలోని కొన్ని మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీ పరిధిలోకి విలీనం చేయడంతో, ఆయా ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు అధిక జీవన వ్యయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ పరిధిలోకి కొత్తగా విలీనమైన మున్సిపాలిటీలకు కూడా హెచ్ఆర్ఏ 24 శాతం, సీసీఏ రూ.1,250 చొప్పున ప్రతినెల అమలు చేయాలని కోరారు. అలాగే జీహెచ్ఎంసీ పరిధి నుండి ఎనిమిది కిలోమీటర్ల వ్యాసార్థంలో ఉన్న యెల్లంపేట, అలియాబాద్, మూడుచింతలపల్లి ప్రాంతాలకు వర్తించే నిబంధనలను పరిగణనలోకి తీసుకొని అక్కడి ఉద్యోగులకు కూడా ఈ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం ఈ ప్రతినిధ్యాన్ని అనుకూలంగా పరిగణించి ఉత్తర్వులు జారీ చేస్తే ఉద్యోగుల ఆర్థిక భద్రత మరింత బలపడుతుందని బి. రవి ప్రకాశ్ పేర్కొన్నారు. అనంతరం కీసర ఆర్డీఓ కార్యాలయంలో కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని, కలెక్టర్ కార్యాలయంలో విశిష్ట సేవలు అందించినందుకు ఆర్‌డీఓ కార్యాలయ డిఏఓ రామ్ మోహన్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజెటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సీనియర్ నాయకులు లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, మేడ్చల్ యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్ (కలెక్టరేట్ యూనిట్), లక్ష్మణ్, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## తూప్రఖుర్దు సర్పంచ్ గా గొల్లూరి రాజు

### ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తాను



**మహేశ్వరం,డిసెంబర్18(జనంసాక్షి):** తుప్రాఖుర్దు గ్రామ సర్పంచ్ గా గొల్లూరి రాజు ఎన్నికయ్యారు.114 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.ఈ సందర్బంగా తూప్రఖుర్దు సర్పంచ్ గొల్లూరి రాజు మాట్లాడుతూ...కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానన్నారు.తనకు తుప్రాఖుర్దు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామస్థులకు,తన గెలుపు కోసం నిరంతరం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మాణిక్యమ్మగూడ ప్రజలకు సేవకురాలుగా పనిచేస్తా

### గ్రామస్తులందరికీ కృతజ్ఞతలు

### మాణిక్యమ్మగూడ సర్పంచ్ జెన్నపల్లి పద్మ కృష్ణ



**మహేశ్వరం, డిసెంబర్ 18 (జనంసాక్షి):**మాణిక్యమ్మగూడ గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జెన్నపల్లి పద్మ కృష్ణ 337 ఓట్ల మెజార్టీతో గెలిచారు.గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన 8 మంది వార్డు అభ్యర్థులు గెలిచారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జెన్నపల్లి పద్మ కృష్ణ మాట్లాడుతూ...కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ పథకా లను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానన్నారు.మాణిక్యమ్మగూడ గ్రామ సేవకురాలుగా పని చేస్తానన్నారు.గతంలో తన మామ జెన్నపల్లి యాదయ్య మాణిక్యమ్మ 0గూడ గ్రామానికి సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామానికి చేసిన సేవలు తన గెలుపుకు,8 వార్డు సభ్యుల గెలుపు కోసం నిరంతరం కష్టపడిన బీఆర్ఎస్ పార్టీ నాయకులకు,కార్యకర్తులకు,అభిమానులకు,మాణిక్యమ్మగూడ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మొండిగౌరెల్లి అభివృద్ధికి అందరితో కలిసి పనిచేస్తా

### బిజెపి కాంగ్రెస్ మిత్ర పక్షాల సర్పంచ్ , కొలను రమాదేవి మల్లారెడ్డి , ఉపసర్పంచి బడే కుమార్

**యాచారం, డిసెంబర్ 18(జనంసాక్షి):** మండల పరిధిలోని మొండి గౌరెల్లి. కాంగ్రెస్ పార్టీ. బిజెపి పార్టీ. బలపరిచిన, కొలను. రమాదేవి మల్లారెడ్డి. ఉపసర్పంచ్ బడే కుమార్. వార్డు సభ్యులు. తాండ్ర యాదయ్య చిన్న. బోరిగ. మంగమ్మయాదయ్య. తాండ్ర రవీందర్. ఎట్టివిజయలక్ష్మి.రాజు. నక్క. బాలరాజ్ .గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా. సర్పంచి రమాదేవి మాట్లాడుతూ మొండి గౌరెల్లి. గ్రామాన్నిరాజకీయాల కతీతంగా అందరితో కలిసి పని చేస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధికి అందరి సూచనలు సలహాలు తీసుకుంటానని చెప్పారు. గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఉప సర్పంచ్ బడే కుమార్ వార్డు సభ్యుల సహకారం తో మౌలిక సౌకర్యాలపై ఎమ్మెల్యే మల్రెడ్డి. రంగారెడ్డి. కేంద్ర రాష్ట్ర.ప్రభుత్వ సహకారం తీసుకొని అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. గ్రామంలో అండర్ డ్రైనేజ్ పనులు పూర్తి చేస్తానని. పెండింగ్ లో ఉన్న గుల్ల నిర్మాణ దశను గుడి సభ్యుల. ప్రజల. దాతల. సహకారంతో. నిర్మాణాన్ని పూర్తి చేయిస్తానని తెలిపారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు మాజీ ప్రజాప్రతినిధులు అభిమానులు ఎట్టి లక్ష్మయ్య. కొలం బుచ్చిరెడ్డి మేఘనాథ్ రెడ్డి. కట్టెల మహేందర్. కొప్పుల శంకరయ్య. గురక రవీ. బోరియా. నరసింహ. గుర్రం మహేందర్ రెడ్డి. తాండ లక్ష్మయ్య. ఎట్టి నరసింహ. సాకలి యాదయ్య. మరింత మంది కార్యకర్తలతో.శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.ఎట్టి లక్ష్మయ్య. గ్రామ సర్పంచి గెలవాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని వేడుకున్నాడు. స్వాములవారు కరుణించి కొలను రమాదేవి మల్లారెడ్డి .నీ గ్రామ సర్పంచిగా కానుకగా ఇవ్వడంతో ఎంతో సంతోషం ఉందని ఆ సంతోషంలో గుడి నిర్మాణ భాగంలో మొట్టమొదటిసారి దాతగా 50వేల రూపాయలు ఇప్పటికే ఇచ్చినట్లు. తెలిపారు. సామి ఆశీస్సులతో గ్రామ సర్పంచ్ గెలిపించినందుకు కానుకగా. లక్ష రూపాయలు. గుడి నిర్మాణ పనులకు విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అట్టి రూపాయలను గ్రామ సర్పంచి చేతుల మీదుగా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## విజయ హైస్కూల్లో విద్యార్థులకు షిటీమ్ అవగాహన సదస్సు



**కాప్రా, డిసెంబర్ 18 (జనంసాక్షి) :** కాప్రా లోని విజయ హైస్కూల్ , పాఠశాల ఆవరణలో షీ-టీం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హబీబ్ ఇన్‌చార్జి శ్రీమతి నళిని నేతృత్వంలో విద్యార్థులకు షీ టీం, సైబర్‌క్రైమ్, చైల్డ్ హెరాస్మెంట్, డ్రగ్స్, వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా చీటీ ఇన్స్పెక్టర్ నళిని మాట్లాడుతూ కు షీ టీం, సైబర్‌క్రైమ్, చైల్డ్ హెరాస్మెంట్, డ్రగ్స్, రోడ్ సేఫ్టీ, ఆన్లైన్ గేమింగ్, సోషల్ మీడియాలో జరిగే మోసాలు, వాట్సప్ చాటింగ్, ప్రతిరోజూ ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలో అనే మొదలైన అంశాల భద్రతా చర్యలపై ఎలా దృష్టి సారించాలో ఒక అద్భుతమైన అవగాహన సదస్సును మొబైల్ వీడియో షోను కుషాయిగూడ డివిజన్‌కు చెందిన షీటీమ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హబీబ్ ఇన్‌చార్జి శ్రీమతి నళిని హావిజయ హైస్కూల్లో విద్యార్థులకు షిటీమ్ అవగాహన సదస్సు విజయ హైస్కూల్ కాప్రా, పాఠశాల ఆవరణలో షీ-టీం నేతృత్వంలో విద్యార్థులకు సైబర్‌క్రైమ్, చైల్డ్ హెరాస్మెంట్, డ్రగ్స్, రోడ్ సేఫ్టీ, ఆన్లైన్ గేమింగ్, సోషల్ మీడియాలో జరిగే మోసాలు, వాట్సప్ చాటింగ్, ప్రతిరోజూ ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలో అనే మొదలైన అంశాల భద్రతా చర్యలపై ఎలా దృష్టి సారించాలో ఒక అద్భుతమైన అవగాహన సదస్సును మొబైల్ వీడియో షోను కుషాయిగూడ డివిజన్‌కు చెందిన షీటీమ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హబీబ్ ఇన్‌చార్జి శ్రీమతి నళిని హాజరై ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ భద్రత, స్వీయ-అవగాహన మరియు అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడం యొక్క ప్రాముఖ్యత కోసం అవసరమైన వ్యూహాలను 6 నుండి 10వ తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిజిటల్ ప్రపంచాన్ని సురక్షితంగా నావిగేట్ చేయడానికి ప్రతి ఒక్కరికీ విలువైన జ్ఞానాన్ని సమకూర్చి, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సైబర్ నేరాల పట్ల ఎలా మెలగాలో వాటిని ఎలా అదుపు చేయాలో తెలియజేశారు. సురక్షితమైన సమాజాన్ని నిర్మించడంలో అంకిత భావం కలిగి సురక్షితమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందడం కోసం మెరుగైన అవగాహనను అందించినందుకు పాఠశాల కరెస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్ షీటీంకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. సురక్షితమైన సహాయక వాతావరణాన్ని పెంపొందించడాన్ని కొనసాగిద్దాం. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వీణ గారు,ప్రిన్సిపల్ దేవినేని వెంగబాబుగారు, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.జరై ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ భద్రత, స్వీయ-అవగాహన మరియు అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడం యొక్క ప్రాముఖ్యత కోసం అవసరమైన వ్యూహాలను 6 నుండి 10వ తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిజిటల్ ప్రపంచాన్ని సురక్షితంగా నావిగేట్ చేయడానికి ప్రతి ఒక్కరికీ విలువైన జ్ఞానాన్ని సమకూర్చి, విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు సైబర్ నేరాల పట్ల ఎలా మెలగాలో వాటిని ఎలా అదుపు చేయాలో తెలియజేశారు. సురక్షితమైన సమాజాన్ని నిర్మించడంలో అంకితభావం కలిగి సురక్షితమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందడం కోసం మెరుగైన అవగాహనను అందించినందుకు పాఠశాల కరెస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్ షీటీంకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.సురక్షితమైన మరియు సహాయక వాతావరణాన్ని పెంపొందించడాన్ని కొనసాగిద్దాం.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వీణ,ప్రిన్సిపల్ దేవినేని వెంగబాబుగారు, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ సమస్యను గాలికి వదిలేసిన మునిసిపల్ అధికారులు


### విన్నవించి రెండు నెలలు గడిచిన స్పందన శూన్యం

### కాలనీవాసులు ముక్కు మూసుకోని మురుగు నీటిలో నడుస్తున్న వైనం



**శంకర్ పల్లి, డిసెంబర్ 18 (జనంసాక్షి):** మున్సిపాలిటీ లోని క్రిస్టల్ టౌన్షిప్ లో డ్రైనేజ్ పైప్ లైన్లు పగిలి మురుగునీరు నిత్యం రోడ్ల పైన ప్రవహిస్తూ దుర్గంధాన్ని వెదజల్లడం జరుగుతుంది,దానితో కాలనీలో దోమలు పెరిగి కాలనీవాసులు రోగాల బారిన పడడం జరుగుతుంది.కాలనీలో నూతన డ్రైనేజీ పైపులైన్ల ఏర్పాటు , సిసి రోడ్ల నిర్మాణం గురించి గత అక్టోబర్ మాసంలో కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ యోగే ష్ కుమార్ కి కలిసి కాలనీలోని పలు సమస్యల గురించి విన్నవించి వినతి పత్రం ఇచ్చిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదనీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే అంశంపై మునిసిపల్ కమిషనర్ గారికి కాలనీవాసులు అనేకమార్లు ఫోన్ చేసిన, వాట్సాప్ మెసేజ్లు చేసిన ఏ మాత్రం స్పందించడం లేదు,తద్వారా కాలనీలో డ్రైనేజీ సమస్య రోజు రోజుకి జటిలం కావడం జరుగుతుందనీ కాలనీవా సులు వాపోతున్నారు.రోజు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, విధులకు వెళ్లే ఉద్యోగులు వరి చేను కరిగేటిని తలపించే బురుజలో నడుస్తూ నారక యాతన అనుభవించడం జరుగుతుందని మట్టి రోడ్లు బురజమయం కావడంతో కాలనీలోకి వాటర్ బబుల్స్ తీసుకొచ్చే ఆటోలు సహితం రావడం లేదని చెబుతున్నారు. కాబట్టి ఈ సమస్యను మున్సిపల్ సిబ్బంది పట్టించుకోనందున,కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లాలని కాలనీవా సులు భావిస్తున్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**కేశంపేట్, డిసెంబర్ 18 (జనంసాక్షి) :** మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలు శంకరమ్మ మృతి చెందింది. విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి 5 వేలు, గ్రామ పంచాయతీ తరపున 10 వేలు, గ్రామ నాయకులు 6 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ , ఉప సర్పంచ్ సఫూరా అమేర్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, వార్డు సభ్యులు చంద్రయ్య, రిజ్వానా బే గం , మోహిజ్, మంజుల జంగేష్, నాగరాజు, వెంకటమ్మ మల్లయ్య, నాయకు లు జంగయ్య, మల్లయ్య, శ్రీశైలం, ఖాజాపాషా, ముత్యాలు, శేఖర్, పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థలో ప్రిన్సిపాల్ జి.నరేందర్

### బాధ్యతతో సేవలందించాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేశ్ కుమార్



**తాండూరు డిసెంబర్ 18 (జనంసాక్షి):** విద్యార్థులకు పాఠాలు బోదించే సిద్దార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంజిపల్లి నరేందర్ తాండూరులోని సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌గా నియామకం అయిన సందర్భంగా, ఆయనను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేశ్ కుమార్ తో టి నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా యు.రమేశ్ కుమార్ మాట్లాడుతూ గౌరవనీయ బాధ్యతను నరేందర్ సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యు.రమేశ్ కుమార్ తో పాటు ప్యాట సుభాష్ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, బంటారాం భద్రేశ్వర్, రజినీకాంత్, నాగారం మల్లేశం, ఆంజనేయులు, మఠం మల్లికార్జున, ప్రహ్లాద్, హన్మప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొని నరేందర్ సార్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు.

## తాండూరులో అయ్యప్ప స్వాములు రక్తదానం



**తాండూరు డిసెంబర్ 18(జనంసాక్షి) :** పట్టణంలో ని పాలనిమలై ఆశ్రమం మహేష్ గురు స్వామి మరియు సిద్దార్థ రెడ్డి స్వామి వి ఫర్ యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల సహకారంతో గురువారం తాండూర్ పట్టణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ రక్తదాన శిబిరంలో 20 మందికి పైగా స్వాములు రక్తదా నం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఒక మనిషి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు.ఎవరికి ఎప్పుడు ఎక్కడ అవసరం ఉన్నా మేము రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రక్తదానం చేసిన స్వాములు వీర రెడ్డి,భువనేశ్వర్ రెడ్డి స్వామి, గోవర్ధన్ రెడ్డి గురు స్వామి, సత్యనారాయణ రెడ్డి స్వామి, శ్రీకాంత్, రమేష్,ముకేశ్,ప్రవీణ్ రెడ్డి,వెంకట్,స్వామి అయ్యప్ప స్వాములు రక్తనిధి కేంద్ర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ గా గెలిచిన వారంలోనే అభివృద్ధి పనులు ప్రారంభం

- ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి
- గ్రామ అభివృద్ధే ప్రథమ లక్ష్యం
- ప్రజలు సహకరిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాం
- దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు





**తాండూరు డిసెంబర్ 18(జనంసాక్షి):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రేణుకా దేవి కిషన్ రావు తన సమీప అభ్యర్థి పై ఘన విజయం సాధించారు. ఎన్నికల్లో గెలిచిన వారం రోజుల్లోనే గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు.వారం రోజుల్లోనే సమస్యలపై స్పందించారు. ప్రజల కు ఇబ్బందిగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ తొలగించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు మాట్లాడుతూ దేవనూరు గ్రామంలోని 9 వార్డులలో ఎలాంటి సమస్య ఏర్పడిన తమ ద ృష్టికి తీసుకువస్తే క్షణ?ంగా పరిశీలించి పరిష్కరించేందుకు క ృషి చేస్తామని వెల్లడించారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక ద ృష్టి సారించామని పేర్కొన్నారు. గ్రామ అభివ ృద్ధే ప్రథమ లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. పార్టీలకతీతం గా ప్రతి ఒక్కరు సహకరిస్తే గ్రామ అభివ ృద్ధిలో మునుపె న్నడూ లేని విధంగా కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. మంచినీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. అదేవి ధంగా డ్రైనేజీ వ్యవస్థ పై కూడా దృష్టి సారి స్తామని తెలిపారు. గ్రామప్రజల సహకారంతో ఘన విజయం సాధించి నందుకు గాను ప్రతిఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## సీనియర్ సిటిజన్ల అనుభవాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### మన్సూరాబాద్‌లో చరిత్రాత్మక క్యారమ్స్ టోర్నమెంట్

### కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**హయత్ నగర్, డిసెంబర్ 18 (జనంసాక్షి):** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ నార్త్ కాలనీ సంక్షేమ భవనంలో ఆదర్శ సీనియర్ సిటిజన్ నేతృత్వంలో ఫస్ట్ తెలంగాణ ఓపెన్ క్యారమ్స్ టోర్నమెంట్ ఫర్ సీనియర్ సిటిజన్స్ కార్యక్రమాన్ని తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఎ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, టిటిఎ ప్రతినిధులు హాజరై, ఆదర్శ సీనియర్ సిటిజన్స్ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి క్యారమ్స్ పోటీలను అధికారికంగా ప్రారంభించారు.

**ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..**

డివిజన్‌లో సీనియర్ సిటిజన్లు సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తూ, తమ అనుభవాలతో యువతకు ఆదర్శంగా ఉంటున్నారని వారు ప్రశంసించారు. సీనియర్ సిటిజన్లకు ఈ క్యారమ్స్ పోటీల ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని వారిని ప్రోత్సహించే దిశగా తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలి సారిగా రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున క్యారమ్స్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని వారు తెలిపారు. తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ నాయకత్వంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, తెలంగాణ సమాజానికి సేవలను, వ్యక్తుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ప్రయత్నాలు చేయడం అత్యంత గొప్ప సేవాభావమని వారు ప్రశంసించారు. డబ్బులు ఉన్నవాళ్లు చాలామంది ఉంటారు కానీ మనం, మన ఊరు, మన ప్రాంతం, మన తెలంగాణ సమాజం బాగుపడాలి అనే ఆలోచనతో ముందుకు రావడం నిజమైన సేవ అని, ఈ సేవా భావనతో పనిచేస్తున్న టిటిఎ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు చింతారెడ్డి కృషా?రెడ్డి, సత్యనారాయణ, రామ్ రెడ్డి, సత్యనారాయణ రావు, విశ్వేశ్వరరావు, రామచంద్రారెడ్డి, ప్రవీణ్ కుమార్, క ృపాకర్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.

### ఇచ్చిన హామీని నెరవేర్చిన

## మర్పల్లి గ్రామ సర్పంచ్ రామేశ్వర్



**మర్పల్లి డిసెంబర్ 18 (జనంసాక్షి):** ప్రజల దాహాన్ని తీర్చేందుకే నూతన బోరు వేసామని మర్పల్లి గ్రామ సర్పంచ్ రామేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని 10 వార్డులో స్థానిక నాయకులు, గ్రామస్తులతో కలిసి నూతన బోర్ ను వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది ఎండాకాలన్నీ ద ృష్టిలో ఉంచుకొని గ్రామంలో ఎక్కడ కూడా నీటి సమస్య రాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇచ్చిన హామీలను మరిచే నాయకున్ని కాదని ఇచ్చిన ప్రతి ఒక్క మాట నిలబెట్టుకుంటానన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న నా ద ృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు, మాజీ ఎంపీటీసీ శేఖర్ యాదవ్, నర్సింలు యాదవ్, దివాకర్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు లడ్డు, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు



**శామీర్ పేట్ డిసెంబర్ 18 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వీరాల ప్రకారం.. గురువారం అల్వాల్ కు చెందిన పసుపుల ప్రసాద్ గౌడ్, కౌకూర్ కు చెందిన తూర్పాటి లక్ష్మి(40) వ ృత్తి కూలీ ప్రసాద్ గౌడ్ తన ద్విచక్ర వాహనంపై లక్ష్మిని ఎక్కించుకొని శామీర్ పేట వైపు నుంచి అల్వాల్ వైపుకు వెళుతుండగా మార్గమధ్యంలోని తూంకుంట లోని సమ్మర్ గ్రీన్ ఎదురుగా రాజీవ్ రహదారిపై కరీంనగర్ వైపు నుంచి హైదరాబాదు వెళ్తున్న బస్సు అతివేగంగా వెళ్తూ ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై వెనకాల కూర్చున్న లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందిందగా వాహ నం నడుపు తున్న ప్రసాద్ గౌడ్‌కు తీవ్ర గాయాల య్యాయి. సమాచారం తెలుసుకున్న ఇన్స్పెక్టర్ శ్రీనాథ్, ఎస్సైతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నాడు. ప్రమాద సంఘటనను పరిశీలించిన పోలీసులు పంచ నామ నిర్వహించారు. మ ృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు బైక్ నడుపుతున్న ప్రసాద్ గౌడ్ ఫిర్యాదుతో శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన

### దిందు ప్రవీణ్ గౌడ్



**హయత్ నగర్, డిసెంబర్ 18 (జనంసాక్షి):** లెక్చరర్స్ కాలనీ డివిజన్ లోని వినాయక నగర్ కాలనీకి చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని ఐశ్వర్య గుప్తా కళాశాలకు వెళ్తున్న సమయంలో హయత్‌నగర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం ఆ కుటుంబానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ డైరెక్టర్, సామాజిక నాయకుడు దిందు ప్రవీణ్ గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ ఘటన చాలా బాధాకరం, ఐశ్వర్య గుప్తా కుటుంబానికి నేను పూర్తిగా అండగా ఉంటాను వారు అన్నారు. ఈ విషయాన్ని తప్పకుండా ఎల్.బీ.నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మధు యశ్కీ గౌడ్ ద ృష్టికి తీసుకెళ్తాను, ప్రమాదానికి కారణమైన వ్యక్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాను అని వారు స్పష్టం చేశారు. ఈ భరోసాతో కుటుంబ సభ్యులకు కొంత ధైర్యం కలిగింది. ఈ ఘటనపై స్థానిక ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, రహదారి భద్రత చర్యలు కఠినంగా అమలు చేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. విషాద ఘటనపై లెక్చరర్స్ కాలనీ, వినాయక నగర్ ప్రాంత ప్రజలు ఐశ్వర్య గుప్తా ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబానికి ప్రభుత్వం నుంచి చట్ట పరమైన న్యాయం అందించాలని వారు కోరుతున్నారు.

## సర్పంచులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

- పథకాలను లబ్ధిదారులకు చేరేలా సర్పంచులు కృషి చేయాలి
- మహేశ్వరం నియోజవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్



**మహేశ్వరం,డిసెంబర్18(జనంసాక్షి):** గ్రామాలల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివ ృద్ధికి పాటుపడాలని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. గురువారం మహేశ్వరం మండలం డబిల్ గూడ గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మ,పెద్దమ్మ తండా సర్పంచ్ రవి నాయక్, గొల్లూరు సర్పంచ్ ధార నర్సింహను అందెల శ్రీరాములు యాదవ్ శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ...సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేరేలా క ృషి చేయాలన్నారు. రానున్న జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు యాదిష్,ఉప సర్పంచ్ అల్వాల ఓం ప్రకాష్, మాజీ సర్పంచ్ బుగ్గని శంకర్,మాజీ ఎంపీటీసీ క ృషా? నాయక్,గోపాల్ నాయక్,ధార శ్రీనివాస్,రఘుపతి గౌడ్, ఉపేందర్,యాదయ్య,ఆవుల శ్రీశైలం, బొర్ర యాదయ్య, దేవేందర్,పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన

### కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, డిసెంబర్ 18 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ లోని హనుమాన్ నగర్, సుభద్ర కాలనీ లలో జరుగుతున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రగతి, నాణ్యత, పనితీరును స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, సంబంధించిన అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా రోడ్ పనులను త్వరితగతిన,నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వారు అన్నారు. డివిజన్ అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రతి పనిని పర్యవేక్షిస్తూ ముందుకు తీసుకెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం డి ఈ దామోదర్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏ పార్టీ? ప్రజలకు సమాధానం చెప్పాలి

**బిజెపి విమర్శలు**



**రాజేంద్రనగర్, డిసెంబర్18(జనంసాక్షి):** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నామని చెప్పుకుంటున్న ఐదుగురు ఎమ్మెల్యాలకు ఆధారాలు లేవని వ్యాఖ్యానించిన నేప థ్యంలో, రాజేంద్ర్ నగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ ఏ పార్టీకి చెందినవారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రకాశ్ గౌడ్ ప్రజ లతో రాజకీయ నాటకం ఆడుతు న్నా రని, అభివ ృద్ధిని పక్కనబెట్టి షాప్ ఓపెనింగ్స్, ఫంక్షన్లకే పరిమితమయ్యా రని విమర్శించారు.